# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 13 | జూలై | 2025 | పేజీలు: 5




2

## పోచెరా సబ్ సెంటర్ తనిఖీ

అర్హతకి మించిన వైద్యం చేసిన

ఆర్ఎంపి క్లీనిక్ సీజ్

అనధికార వైద్యం ప్రమాదకరం





5

కార్మిక వాడల్లో ..

# పడకేసిన పారిశుధ్యం

- మున్సిపల్ నిధులతో ప్రణాళిక లేని డ్రైన్ నిర్మాణం.
- సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్మిక గృహాలోకి మరుగుదొడ్డి నీరు.
- రక్షణ లేకుండా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సివిల్ డిపార్ట్మెంట్ సివిక్ సిబ్బంది..
- ప్రమాదకరంగా మారిన బారి వృక్షాలు, కొమ్మల మధ్య విద్యుత్ తీగలు, పగులు తేలుతున్న క్వార్టర్స్..



3

## నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా పర్యవేక్షించాలి

ప్రతి ఒక్క కేసుపై సీఐ అధికారితో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

ప్రతి కేసులో కోర్టు ట్రయల్ ప్రా రంభం అయ్యే విధంగా కృషి చే యాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం



5

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

జాన్సన్ నాయక్ నిర్వహించిన

## మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన

పాల్గొన్న బోత్ ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి



## పుస్తకాలు చదవండి ఆగ్రగణ్యులు కండి

విద్యార్థులకు కలెక్టర్ రాజర్షి షా పిలుపు

3



# పోచెరా సబ్‌సెంటర్ తనిఖీ



- అర్హతకి మించిన వైద్యం చేసిన ఆర్ ఎం పి క్లీనిక్ సీజ్
- అనధికార వైద్యం ప్రమాదకరం
- అధికారులు హెచ్చరిక

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశా ను సారం శనివారం అదిలా బాద్ జిల్లా సోనాలా మండలం లోని పోచేరా గ్రామ సబ్ సెంట ర్ ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆ కస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా మలేరియా ని వారణ అధికారి డాక్టర్ ఎం. శ్రీ ధర్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. సబ్‌సెంటర్‌లో రికార్డులను పరి శీలించిన అధికారులు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. విధులకు కచ్చితంగా సమయా నికి హాజరు కావడం, అన్ని రికా ర్డులను సరిగ్గా నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై ప్రజ లకు అవగాహన కల్పించడం, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించ డం వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలతో మాట్లాడి, మ లేరియా, డెంగ్యూ వంటి సీజన ల్ వ్యాధుల నివారణపై వివరిం చారు. ప్రభుత్వ దవాఖానలను వినియోగించు కోవాలని, అర్హత కలిగిన వైద్యుల వద్దే వైద్యం పొందాలని సూచించారు. గ్రా మంలో అనధికారంగా పని చే స్తున్న ఓ ఆర్ ఎం పి క్లినిక్ ను సీజ్ చేశారు. అనధికార వైద్యు లు ఎక్కువగా నొప్పి ఇంజె క్షన్ లు, స్టెరాయిడ్లు, యాంటీ బ యాటిక్స్ వంటి మందులు వి నియోగించటం వల్ల కిడ్నీ ఫె యిల్యూర్ వంటి తీవ్రమైన స మస్యలు వస్తున్నాయి," అని అధికారులు తెలిపారు. ఆర్ ఎం పి లకు కేవలం ప్రాథమిక వైద్యం (ఫస్ట్ ఎయిడ్) మాత్ర మే అనుమతించబడిందని, ఆ దాటితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మీ ఆరోగ్యం మీ బాధ్యత. ప్రభు త్వ ఆసుపత్రులను ఉపయో గించండి. సరైన వైద్యుల దగ్గర మాత్రమే చికిత్స తీసుకుని ఆ రోగ్యంగా ఉండండి" అని అధి కారులు ప్రజలకు సూచించా రు.



## మైనార్టీ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన ఎస్సై రాహుల్ గైక్వాడ్



**ఖానాపూర్ , జూలై12 (ప్రజా జ్యోతి):** కళాశాలలో సీనియర్ జూనియర్ అంటూ ర్యాగింగ్ చేసే విధానాన్ని నిషేధిస్తున్నట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు స్థానిక మైనార్టీ బాయ్స్ ఇంటర్మీడియట్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు తోటి విద్యార్థుల పట్ల అవహేళన చేస్తూ ర్యాగింగ్ పేరా అవమానానికి గురిచేసిన సంఘటనలతో అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని ఇది చట్టరీత్యా నేరమని ఎస్సై రాహుల్ గైక్వాడ్ విద్యార్థులతో అన్నారు చదువులో పోటీపడి చదువులో నువ్వు యెుక్కువా నేను తక్కువ అన్న భావనతో పోటీపడే భావనలతో ర్యాగింగ్ చేయాలి తప్ప ఎదుటి విద్యార్థిని బాధపడే విధంగా చేస్తే సహించేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ , జూలై 12 ( ప్రజాజ్యోతి):** అనారోగ్యం తొ హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో బాధపడుతు చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.ఆయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.

# దేశానికి దిశా నిర్దేశం చేయనున్న తెలంగాణ

**బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు**
**బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా సంబరాలు**

**బోథ్ , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి మండలి బీసీలకు 42% విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని తీసుకున్న నిర్ణయానిన్ని హర్షిస్తూ బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపవాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్, ఎన్నికల హామీ ప్రకారం దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు జనాభా ధమాషా ప్రకారం ఎవరు ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడంచారిత్రాత్మక నిర్ణయం అని, ఇది దేశని రాజకీయాలకు దిశా నిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు బిజెపి బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలలో కూడా బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని, చట్టసభల్లో బీసీ స్థానాలు పెంచే



విధంగా దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, యల్ల ఇంద్రారెడ్డి, సుద్ధుల అరుణ్ రెడ్డి, చెట్లపల్లి అనిల్, కసిరే పోతన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్రాహార, షేక్ షాకీర్, దయాకర్, భోజన్న, రాజశేఖర్, హసిబ్, మహమ్మద్ అబుద్, రహీముద్దీన్ ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ లో 7 జిల్లాల మండల అధ్యక్షులకు శిక్షణా తరగతులు

**జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**



**ఖానాపూర్, జూలై 12 ( ప్రజా జ్యోతి ):** బీజేపీ రాష్ట్ర నేతలు, వివిధ జిల్లాల అధ్యక్షులకు నిర్మల్ జిల్లా కేంద్రంలో త్వరలో అదిలాబాద్ పార్లమెంట్, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోనీ జిల్లాల మండల అధ్యక్షులకు 2 రోజుల శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు, ఈ మేరకు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతనశనివారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కె.మాధవి అవని కాంత్ పాండే నాగపరిమల హాజరయ్యారు శిక్షణా కార్యక్రమాలపై వివిధ జిల్లాల నుండి హాజరైన, జిల్లా అధ్యక్షులతో చర్చించి త్వరలోనే తేదీని ప్రకటించి, శిక్షణా తరగతుల నిర్వహిస్తామని రాష్ట్ర నాయకులు తెలిపారు.

## ప్రజల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ , జూలై 12 ( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి హెూదాలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ శనివారం హైదరాబాదులోని గాంధీ భవనంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు అందుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, సమస్యలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఆర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ షెడ్యూలు పొడగింపు

**జిల్లా విద్యాశాఖాధికారి ఏనుగు శ్రీనివాసరెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల (ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫావాన్, మంచిర్యాల, నిర్మల్) లో గల ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలలో 2025-26 విద్యా సంగాను పదవ త రగతి, ఇంటర్మీడియట్ కోర్సు లలో (దూర విభాగం) అడికేష న్ పొందుటకు ఏలాంటి అపరాధ రుసుము లేకుండా చివరి తేదీ 31.07.2025 వరకు గడు వు పొడగించినట్లు జిల్లా వి ద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఇంటర్మీ డియట్ లో ప్రవేశం పొందగో రుఎస్. ఎస్. సి, ఇంటర్మీడియ ట్ అభ్యాసకులు తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం వైట్ సైట్ Www. Telan ganaopen school.org ద్వారా ఆన్లైన్ ఫారంను (నమోద పూర్తి చేసి డెబిట్/క్రెడిట్ కార్డు, నెట్ బ్యాం కింగ్ ద్వార అడ్మీషన్ ఫీజు చెల్లించి రసీదు పొంది, సంబం ధిత అధ్యాయన కేంద్రాలలో అడ్మిషన్ ఫారం ప్రింటౌట్ తో పాటు ధృవ పత్రాలను 'సమర్పించాలి అని వివరించారు. ఆడిషన్ ఫీజు ఆన్ లైన్ ద్వార చెల్లించిన సంక్షిప్త సమాచారం (ఓటీపీ) వారి సెల్ ఫోన్లకు అం దుతుందని, ఆర్డినేటర్స్ ప్రధా నోపాధ్యాయులు, అధ్యాయన కేంద్రాల కోప్రిన్సిపాల్స్) మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది ఇట్టి విషయ మును విస్తృత ప్రచారము చే సి అభ్యాసకులు అధిక సంఖ్య లో ఆడ్మిషన్ పొందుటకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వి ద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## పుస్తకాలు చదవండి- అగ్ర గణ్యులు కండి

### విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజాజ్యోతి):** విద్యార్థులు పుస్తకాలు చదవ టం అలవరుచుకోవాలని, భవిష్యత్తులో పుస్తక పఠనమే విద్యార్థులను అగ్రగణ్యుంగా ని లుపు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. బోరజ్ మండలం పిప్పర్ వాడ గ్రామంలో శనివారం జరిగిన కథారచయిత బి. మురళీధర్ రాసిన "మౌనం ఎరుపు " పుస్త కావిష్కరణ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మౌనం ఎరుపు పుస్తకంతో పా టు ఇటీవల హిందీ లోకి అను వాదమైన ' మోర్ పంకి పేడ్ ' పుస్తకాన్ని స్థానిక అభ్యుదయ పా ఠశాల యాజమాన్య సభ్యు లు రాధాకృష్ణ వెంకట రమణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ విద్యార్థుల్లో ఫఠనా శక్తి పెంపొందించాలని సూచించారు. నేటి ఆధునిక ప్రపంచంలో డిజిటిలైజేషన్ ద్వారా ఎన్నోరకాల సాహిత్యం, రచనలు అందు బాటులోకి వచ్చినప్పటి కీ, భౌతికంగా ఒక పుస్తకాన్ని చే తిలోకి తీసుకుని చదివినప్పు డు కలిగే అనుభూతి అనిర్వ చ నీయమైనదని అన్నారు. జి ల్లా సంస్కృతి, భౌగోళిక విశిష్ట తలను ప్రతిబింబించే సాహి త్యాన్ని ప్రతి ఒక్కరు చదువాలని అన్నారు. విద్యార్థుల్లో ప ఠనాశక్తిని పెంపొందించేందుకు పి.ఎం శ్రీ పాఠశాలల్లో ప్రత్యేక గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రముఖ నవలా రచ యిత వసంతరావు దేశ్ పాండే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత బి. మురళి ధర్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూద న్ రావు, అభ్యుదయ పాఠశా ల యాజమాన్య సభ్యుడు స ర్సన్ వెంకట్ రెడ్డి, జిల్లా రచయితలు ఎస్.రాజవర్ధన్, మన్నె ఏలియా, చాదం ఆశన్న, చ రణ్ దాస్, టి.ఎన్.జి.ఓ ల సం ఘం అధ్యక్షుడు అశోక్ రులు పాల్గొన్నారు.



# కీచకుడికి మరో అవకాశమా..

- విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి బదిలీ
- అధికారుల తీరుపై తల్లిదండ్రుల అనుమానాలు




**చెన్నూరు , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** పాఠశాల ప్రధానో పాధ్యాయుడే కీచకుడి పాత్ర పోసిస్తూ తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడని రోడ్డుపై బైటాయించి విద్యార్థినీలు తీవ్ర ఆందోళన చేపట్టగా, శనివారం రోజున అట్టి ప్రధానోపాధ్యాయున్ని బదిలీ చేస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే అభం శుభం తెలియని ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని విధుల నుండి తొలిగించకుండా బదిలీ



చేయడంపై స్థానికులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అట్టి ఉపాధ్యాయుడిని బదిలీ చేయడమంటే అతనికి అధికారులు మరో అవకాశం ఇచ్చినట్లేనని, మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై ఫోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడుతుండగా, నేడు అధికారులు అతనిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అట్టి ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి తొలగించాలని, లేని పక్షంలో ఆవేదనతో ఆందోళన చేపట్టిన బాలికలపై కక్షపూరిత చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందంటూ విద్యార్థినీల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరి శీలించిన మాజీ ఎంపీ సోయం

**ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామం లో ఇందిరమ్మ పనులను పరిశీ లించిన ఆదిలాబాద్ మాజీ పా ర్లమెంట్ సభ్యులు సోయం బా పూరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో పెద ప్రజల కోసం రా ష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తు న్నారని ప్రతి ఒక్కోరికి ఇందిర మ్మ ఇళ్లు వస్తుందని అన్నారు. ఆయన వెంట టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహ మ్మద్ ముబీన్, దోసండ్ల రాజే ష్, ఇందిరమ్మ లబ్ధిదారులు పా ల్గొన్నారు.



# నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా పర్యవేక్షించాలి





- ప్రతి ఒక్క కేసు పై సీఐ అధికా రితో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి
- ప్రతి కేసులో కోర్టు ట్రయల్ ప్రా రంభం అయ్యే విధంగా కృషి చేయాలి
- ప్రతి శనివారం సర్కిల్ అధికారి తో కోర్టు డ్యూటీ అధికారుల స మావేశం ఏర్పాటు చేయాలి
- కోర్టుల లో నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు నిర్వ హించాలి
- కోర్టుకు హాజరు కానీ నిందితు లకు వారిపై నాన్ బెయిలబుల్ వారింట్ లు వచ్చే విధంగా చే యాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజాజ్యోతి):** శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని అన్ని అన్ని పోలీస్ స్టేషన్ ల కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ప్రత్యేక సమావేశం ఏర్పా టు చేసి సిబ్బందికి పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జి ల్లాలో నమోదైన ప్రతి ఒక్క కే సులో నిందితులు కోర్టుకు హా జరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితు లు తప్పించు కోవడానికి లేకుం డా చూడాలన్నారు. కోర్టుకు హా జరు కాని వారిపై ఎన్ బి డ బ్ల్యూలను తీసుకొని తగు చర్య లను చేపట్టాలన్నారు. ప్రతి శని వారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురో గతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవే క్షించాలని సూచించారు. పోలీ స్ స్టేషన్ లో వారిగా జరుగుతు న్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అ వగాహన కలిగి ఉండాలని, కో ర్టు డ్యూటీ అధికారులకు సూ చించారు. ఉత్తమ ప్రతిభ కన బరిచిన కోర్టు డ్యూటీ అధికా రులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుం దని తెలిపారు. ముఖ్యంగా కో ర్టుల లో నేరస్తులకు శిక్షలు ప డుతూ ఉన్న సందర్భంలో స మాజం సన్మార్గం వైపు ప్రయా ణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టులలో శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమా జంలో నేరాల శాతం తో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నే రస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు.

## సక్రమంగా దర్యాప్తు నిర్వహించి నేరస్థులకు శిక్షలు పడేవి ధంగా కృషి చేయాలి

### హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ అ ధికారులతో ప్రత్యేక శిక్షణ ఏ ర్పాటు
### పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఒక రోజు శిక్షణ
### ప్రత్యేకంగా సన్నివేశాన్ని సృష్టించి సిబ్బందికి శిక్షణ అందజేత
### నెల రోజులలో స్టేషన్ అధికారి కి అన్ని రకాలుగా దర్యాప్తులో సహాయం



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 12 ( ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో దర్యాప్తు చే స్తున్న హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పలు సూచనలు చేశారు. వీలై నంత వరకు తమకు కేటాయించబ డిన కేసుల లో సక్రమంగా దర్యాప్తు నిర్వహించి పూర్తి చే యాలని సూచించారు. వీలై నంతవరకు పార్ట్ 1, పార్ట్ 2, సీ జర్ పంచనామా లాంటివి ని ర్వహించి కేసులో దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. స్టేషన్ అధి కారులకు వీలైనంతవరకు త మ వంతు సహాయాన్ని అంద జేయాలని సూచించారు. ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పా ల్గొన్న సిబ్బందికి అన్ని రకాలు గా శిక్షణ అందజేసి నిష్ణాతుల ను చేయడం జరుగుతుందని సూచించారు. హెడ్ క్వార్టర్స్ లో సన్నివేశాన్ని సృష్టించి ప్ర త్యేకంగా శిక్షణను అందజేయ డం జరుగుతుందని సూచించా రు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించుకుని కేసుల దర్యా ప్తును త్వరగా పూర్తి చేయాల ని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కు మార్, గుణవంత్ రావ్, అంజ మ్మ, కోర్టు లైసెన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, పో లీస్ స్టేషన్ ఎఎస్సైలు హెడ్ కానిస్టేబుల్ లో సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# అర్హతకి మించిన వైద్యం చేసిన ఆర్ఎంపీ క్లినిక్ సీజ్





**బోథ్, జూలై 12 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం బోథ్ మండలంలోని పొచ్చర గ్రామ సబ్‌సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ ఎం. శ్రీధర్, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. సబ్‌సెంటర్‌లో రికార్డులను పరిశీలించిన అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధులకు కచ్చితంగా సమయానికి హాజరుకావడం, అన్ని రికార్డులను సరిగ్గా నిర్వహించడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించడం వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలతో మాట్లాడి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణపై వివరించారు. ప్రభుత్వ దవాఖానలను వినియోగించుకోవాలని, అర్హత కలిగిన వైద్యుల వద్దే వైద్యం పొందాలని సూచించారు. తదుపరి, గ్రామంలో అనధికారంగా పనిచేస్తున్న ఓ ఆర్.ఎం.పి క్లినిక్‌ను సీజ్ చేశారు. అనధికార వైద్యులు ఎక్కువగా నొప్పి ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు, యాంటీబయాటిక్స్ వంటి మం దులు వినియోగించటం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తున్నాయి, అని అధికారులు తెలిపారు. ఆర్.ఎం.పి లకు కేవలం ప్రాథమిక వైద్యం (ఫస్ట్ ఎయిడ్) మాత్రమే అనుమతించ బడిందని, ఆ దాటితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. "మీ ఆరోగ్యం మీ బాధ్యత. ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించండి. సరైన వైద్యుల దగ్గర మాత్రమే చికిత్స తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

# గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల నూ సందర్శించిన

## టిఏజీయస్, డివైయాఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల నాయకులు

### విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు



**వాంకిడి, జూలై 12( ప్రజా జ్యోతి):** తిర్యాణి మండలంలోని గిన్నెదరి ఆశ్రమ బాలికల పాఠశాల నీ టిఏ జి ఎస్ . డివై ఎఫ్ ఐ. సిఐటియు జిల్లా నాయకులు సందర్శి ంచి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరి గింది. ఈ సందర్బంగా టిఏ జి ఎస్ జిల్లా అధ్యక్షులు కొరెంగా మాలా శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యో గాలు చేయాలి అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు. డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లడుతూ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా చదువుకోని 10వ తరగతిలో మంచి మార్కులు, ర్యాంకులు సాధించాలని జిల్లాను మంచిర్యాంకు తో రాష్ట్రంలో మొదటి స్థానం లో ఉండే విధంగా చూడాలి అన్నారు . టిఏ జిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని విద్యార్థులందరు పరిశుభ్రత పాటించాలి అన్నారు .49 జీవోను విద్యార్థులకు వివరించారు గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు . ఆశ్రమ పాఠశాల లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జె.రాజేందర్ మాట్లాడుతూ జిల్లా లో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అనేక సమస్యలకు ఉన్నాయి వాటిని ప్రభుత్వాలు పరిష్కరించడంలో లో పూర్తిగా విఫలం అయ్యాయి అన్నారు. గత సంవత్సరం కుమురం భీం జిల్లాలో ఐదుగురు విద్యార్థులు అనారోగ్య కారణాలతో మరణించడం జరిగిందనీ ఇప్పటివరకు ప్రభుత్వం తరపునుండి ఎలాంటి సహాయం ,ప్రయోజనాలు అందలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ జి యస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు మాలా శ్రీ, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ ,డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గేడం టికానంద్ , గొడిసెల కార్తీక్ , సీ ఐ టి యు జిల్లా అధ్యక్షులు జె .రాజేందర్ డిప్యూటీ వార్డెన్ విజయశాంతి , విద్యార్థులు పాల్గొనరు.

# మాజీ మంత్రి జోగు రామన్నని పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** బేల మండలంలోని చాప్రాళ గ్రామానికి చెందిన యా సం న ర్సింగ్ మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రా మన్న బావ శుక్రవారం మృతి చెందిన వార్త తెలుసుకున్న బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శని వారం వారి కుటుంబ సభ్యుల ను చాప్రాళ గ్రామంలో పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయ కులతో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంత రం జోగు రామన్న తో మాట్లా డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నిర్మల్ మాజీ జడ్పీ చైర్మన్ రాం కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ పీ రాథోడ్ సజన్, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్లు తుల శ్రీని వాస్, తిరుమల్ గౌడ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నాయకులు కేదారే శ్వర్ రెడ్డి, బోథ్ పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రిమ్స్ ఆస్పత్రిలో రోగులను ప రామర్శించిన టీపీసీసీ ఉపాధ్య క్షురాలు ఆత్రం సుగుణ

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై12 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుప త్రిని శుక్రవారం రాత్రి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగు ణక్క సందర్శించారు. పలువు రు రోగులను పరామర్శించి ఆ రోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకున్నారు. సిర్పూర్(యు) మండలం బూర్నూర్ గ్రామానికి చెందిన కనక చిన్ను పటేల్ గత 3 రోజులుగా అనారోగ్యంతో ఐ సీయూ వార్డులో చికిత్స పొం దుతుండగా ఆయన వద్దకు వె ళ్లి పరామర్శించారు. అనా రో గ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరో గ్య పరిస్థితి, అందుతున్న చికి త్స వివరాలను వైద్యులను అడిగి ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. సుగుణ క్క వెంట ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీ నర్ సునీల్ జాదవ్,సంతోష్, విశాల్ తదితరులు ఉన్నారు.

# తాంసి (బి) శివంబి కేశవ ఆలయ మరమ్మతులకు నిధులు మంజూరు

### ప్రొసీడింగ్ అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 12 ( ప్రజా జ్యోతి ):** తాంసి మండల కేంద్రంలో గల శ్రీ శివంబి కేశవ ఆలయంలో కాంపౌండ్ వాల్, కిచెన్,రూమ్స్ నిర్మణాలకు మొదటి దశలో రూ. 25 లక్షలు మంజూరు చే యించి శనివారం నెరడిగొండ మండల కేంద్రంలో ప్రొసీడింగ్ కాపీని ఆలయ సబ్యులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా పొచ్చన్న మహరాజ్ ని సన్మా నించి ఆశీర్వాదం తీసుకున్నా రు. అనంతరం ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే కి ఆల య సభ్యులు ఎమ్మెల్యే ని స న్మానించి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మహేందర్ తదితరులు ఉన్నా రు.

# ఘనంగా ఎల్లమ్మతల్లి పట్నాల జోగు తిరిగే కార్యక్రమం



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 12, (ప్రజా జ్యోతి)** బట్టి సావర్గాం గౌడ గీత కర్మిక సంఘం, దుబ్బగూడ గ్రామస్తు ల ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్ల మ్మ పట్నాలు కార్యక్రమాన్ని గ త మూడు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జోగు తిరగడం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రే ణుక ఎల్లమ్మ విగ్రహానికి సాంప్ర దాయ పూజలు నిర్వహించి ఎ ల్లమ్మ ఒగ్గు కళాకారులు నృ త్యాలు చేస్తూ ఎల్లమ్మ కథను వినిపించారు. పూజాది కార్యక్ర మాల్లో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సం దర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ మన చారిత్రక సంప్ర దాయాలను తెలుసుకోవడం తో పాటు వాటిని ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందన్నా రు. అంతరించి పోతున్న ఎల్ల మ్మ ఒగ్గు కథలు, జానపద కళ లకు జీవం పోసేలా ఆధ్యాత్మి కతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఏంటో ఆనందంగా ఉందన్నారు.అమ్మ వారి కరుణా కటాక్షాలతో ప్రజ లంతా సుఖసంతోషాలతో ఉం డాలని ఆకాంక్షించారు. అనం తరం ఎల్లమ్మ పట్నాల నిర్వా హకులు మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన అమ్మవారికి గం గా స్నానంతో ప్రారంభమై, 11, 12 తేదీల్లో జోగు తిరగడం, ఆ దివారం పోచమ్మ బోనాలు, సో మవారం జోగు తిరగడం, పుట్ట దని లంద ఎల్లమ్మ బోనాలు గుడికి చేరడం జరుగుతుంద న్నారు. 15 వ తేదీన దుబ్బ గూడ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పెద్ద పట్నాం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్ల మ్మ మునిరాజు కళ్యాణం నిర్వ హించడం జరుగుతుందన్నా రు. భక్తులు పెద్ద ఎత్తున హాజ రు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాగరాజ్ గౌడ్, దేవేం దర్ గౌడ్, సాయి చైతన్య గౌడ్, నరేష్ గౌడ్, రమేష్ గౌడ్ ఆది లాబాద్ గౌడ కులస్థులు పాల్గొ న్నారు.

# కార్మిక వాడల్లో పడకేసిన పారిశుధ్యం

- మున్సిపల్ నిధులతో ప్రణాళిక లేని డ్రైన్ నిర్మాణం.
- సింగరేణి అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్మిక గృహాలోకి మురుగుదొడ్డి నీరు.
- రక్షణ లేకుండా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సివిల్ డిపార్ట్మెంట్ సివిక్ సిబ్బంది..
- ప్రమాదకరంగా మారిన భారీ వృక్షాలు, కొమ్మల మధ్య విద్యుత్ తీగలు, పగులు తేలుతున్న క్వార్టర్స్..





**మందమర్రి , జూలై 12 ( ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో మున్సిపాలిటీ కార్మిక వాడలు ఇమిడిపోయే ఉండటంతో కార్మిక కుటుంబాలకు కార్మిక ఇతర కుటుంబాలకు ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు పరిష్కరించాల్సిన అధికారులకు మా పరిధి కాదు అంటే మా పరిధి కాదు అని చెప్పడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏరియా లోని మొదటి జూన్ ప్రాంతంలో మున్సిపల్ నిధులతో ప్రణాళిక లేని డ్రైన్ గతంలో నిర్మాణం చెప్పడం జరిగిందని చెప్పడానికి డి.31, 32, 33, 34, 35, 36, 37, 38 క్వార్టర్స్ వెనుక వైపునా నిలిచిపోతున్న మరుగుదొడ్డి నీరు ముక్కు పుటలు బద్దలై దుర్వాసన అక్కడ వెదజల్లుతుంది. ఇక వర్షాకాలంలో అయితే గాంధీ నగర్ వీధికి అనుకున్న అరవింద్ కిరాణం రోడ్డు వరకు నీరు చేరడంతో కార్మిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల ఫిర్యాదుతో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు సమస్యను పరిష్కరించే దిశగా మ్యాన్ హెూల్ చాంబర్స్ పై దృష్టి పెడుతున్న ఆది తాత్కాలికంగా మాత్రమే పరిమితం అవుతుంది. సుమారు ఏడు చాంబర్స్ గుండా సెప్టిక్ ట్యాంక్ లోకి వెళ్లాల్సిన మరుగుదొడ్డి నీరు అక్కడ సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో నేరుగా బారి డ్రైన్ లోకి మళ్ళించడం జరిగిన దశాబ్దాల క్రితం నిర్మించిన చాంబర్స్ కాలం చేల్లడంతో మరుగుదొడ్డి నీరు ప్రవాహం లేక నిలిచిపోయి క్వార్టర్స్ లోకి చేరుతున్నాయి.

**రక్షణ లేకుండా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సివిల్ డిపార్ట్మెంట్ సివిక్ సిబ్బంది**

ఏరియాలో మొదటి జూన్, రెండోవ, మూడోవ జూన్ లలో విధులు నిర్వహిస్తున్న సివిక్ ఒపంద కార్మికులకు అవసరమైన కనీస రక్షణ పరికరాలు లేకుండా విధులు నిర్వహి ంచడం కనిపిస్తుంది. సింగరేణి సూపర్వైజర్ పర్యవేక్షణలో నిబంధనలు పాటించకుండా కార్మికులు విధులు నిర్వహించడం చూడవచ్చు. విషసర్పాలు, క్రిమి కీటకాల నడుమ పనులు చేసే కార్మికులకు కేటాయించాల్సిన గ్లౌజ్, బూట్లు, రైన్ కోట్లు కాంట్రాక్టర్లు కేటాయించకపోవడంతో భయం గుప్పెట్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.

**ప్రమాదకరంగా మారిన భారీ వృక్షాలు.**

కార్మిక వాడల్లో ప్రమాదకరంగా మారిన బారి వృక్షాలు, చెట్ల కొమ్మల మధ్య గాలి వానలకు తెగిపడే విద్యుత్ తీగలతో కార్మిక కుటుంబాలు భయం గుప్పెట్లో బతుకున్నాయి. వృక్షాల కొమ్మలు క్వార్టర్స్ పై పడుతున్న, చెట్లతో క్వార్టర్స్ పగులు తేలుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కూలిపోయే స్థితిలోకి క్వార్టర్స్ చేరుతున్నాయి. ఏరియా వర్క్ షాప్ లో ఫిర్యాదులు చేసిన అధికారులు ఉద్యోగులు పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.



### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాన్సన్ నాయక్ నిర్వహించిన

## మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన



**ఖానాపూర్ , జూలై 12 ( ప్రజాజ్యోతి):** ఖానాపూర్ బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ ఎం కె ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 5,216 మంది యువతి, యువకులు హాజరైనరని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవా లక్ష్మి బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ ఖానాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదిలాబాద్ మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ ఇతర పార్టీ ప్రముఖ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 67 కంపెనీల హెచ్ ఆర్ ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. 860 మంది నిరుద్యోగులకు నియామక పత్రాలను భూక్యా జాన్సన్ నాయక్ అందించారు. మరో 310 మంది అభ్యర్థులు షార్ట్లిస్టులో ఉన్నారని ఆర్గనైజర్స్ తెలిపారు విద్యార్థులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, అవకాశాలను స్వాద్వి నియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. జాబ్ మేళా ప్రారంభోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యేఅనిల్ జాదవ్ మాట్లాడుతూ, భూక్యా జాన్సన్ నాయక్ ఈ విధమైన జాబ్ మేళాలను నిర్వహించడం సంతోషకరమని, ఈ అవకాశాన్ని యువత తప్పక వినియోగించుకోవాలని అన్నారు. జాబ్ మేళా లో పాల్గొన్న యువతి, యువకుల కోసం భోజనం సౌకర్యాం ఏర్పాటు చేశారు. ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ కంపెనీల స్టాళ్లు ఏర్పాటు చేసి విడివిడిగాఇంటర్వ్యూలు చేశారు . ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ, "ఓడిన గెలిచిన ప్రజల సేవకే నా జీవితం అంకితం. బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు ఈ జాబ్ మేళా ద్వారా కొంతమందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడం సంతోషంగా ఉందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల మాజీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్ పామ్ సాగును చేపట్టాలి



**కుంటాల, జూలై12 (ప్రజా జ్యోతి):** శనివారం రోజున కుంటాల మండలం లోని ఓలా మరియు మేధానపూర్ గ్రామంలోని ఆయిల్ పామ్, పసుపు తోటలను భైంసా డివిజన్ ఉధ్యాన అధికారి జావిద్ పాషా సందర్శించారు, రైతులు ఈ ఖరీఫ్ సీజన్ ఆయిల్ పామ్ తోటలను వేసికుంటే అవి తొందరగా నాటుకోని ఏపుగా పెరుగుతాయని తెలిపారు. రైతులు ఉద్యన శాఖ ద్వారా అందిస్తున్నటువంటి రాయితీ లను ఉపయోగించుకొని పండ్ల తోటలు మరియు ఆయిల్ పామ్ తోటల పెంపకం చెపట్టలన్నారు. వీటిలో ముఖ్యంగా మామిడి, జామ, బొప్పాయి, అరటి, సీతాఫలం, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు50% రాయితీ, మరియు తీగజాతి కూరగాయలు కొరకు శాశ్వత పందిళ్ల్ పథకం ద్వారా 50% రాయితీ, ఆయిల్ పామ్ తోటలకు సబ్సిడీ తో పాటు డ్రిప్ పరికరాలు అందించబడుతుంది కావున రైతు సోదరులు వినియోగించుకోగలరని తెలిపారు. రైతులు కార్యం ఆనందబాయ్, భీమన్న, కళ్యాణ్ రాము, కళ్యాణ్ దిగంబర్ ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి ఆముదరి శ్రీనివాస్ పాలుగోన్నారు.